

ధర్మపురి: జెండావందనం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, అధికారులు

ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

జగిత్యాలటౌన్:జగిత్యాలరూరల్/రాయికల్/బుగ్గారం(ధర్మపురి)/కథలాపూర్/మల్లాపూర్/సారంగాపూర్/కొండగట్టు/మల్యాల/పెగడపల్లి/కోరుట్ల/కోరుట్ల రూరల్/ఇబ్రహీంపట్నం/మేడిపల్లి: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రం, పట్టణాలు, మండల కేంద్రాలు, అన్ని గ్రామాలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ గీతాన్ని ఆలపించారు. తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలను కొనియాడారు. పలు చోట్ల ఉద్యమకారులను సన్మానించారు. స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు. వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులు, యువకులు పాల్గొన్నారు.



పెగడపల్లి: ఎంపీడీవో కార్యాలయంలో జెండావిష్కరణ


మల్యాల: తహసీల్దార్ కార్యాలయంలో..


జెండావిష్కరిస్తున్న అదనపు కలెక్టర్ దివాకర



రాయికల్: మున్సిపల్ కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలు


జగిత్యాల రూరల్: ఎంపీడీవో కార్యాలయంలో..



బీర్‌పూర్ ఎంపీడీవో కార్యాలయంలో..



కోరుట్ల: మున్సిపల్ కార్యాలయంలో జెండావిష్కరిస్తున్న చైర్‌పర్సన్



ఇబ్రహీంపట్నం: మండల పరిషత్ కార్యాలయంలో..


మేడిపల్లి: మండల కేంద్రంలో జెండావిష్కరిస్తున్న నరేశ్‌రెడ్డి



జగిత్యాల పొలాస వ్యవసాయ పరిశోధన స్థానంలో..


ఎస్సీ స్టడీ సర్కిల్ రక్తదాన శిబిరం


సారంగాపూర్: తహసీల్దార్ కార్యాలయంలో జెండావందనం


కథలాపూర్: ఎంపీడీవో కార్యాలయంలో..


బీజేపీ కార్యాలయంలో..


మెట్‌పల్లి: జెండావిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్


మల్లాపూర్: మండల కేంద్రంలో జెండావిష్కరణ


బుగ్గారం: పాఠశాలలో ఆవిర్భావ వేడుకలు


కథలాపూర్: ఎంపీడీవో కార్యాలయంలో జెండావిష్కరిస్తున్న ఎంపీపీ

తెలంగాణ జేఏసీ కన్వీనర్లకు సన్మానం


జేఏసీ కన్వీనర్లను సత్కరిస్తున్న నాయకులు

కోరుట్ల: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని సీ. ప్రభాకర్ స్మారక గ్రంథాలయంలో ఆదివారం గ్రంథాలయ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో జేఏసీల కన్వీనర్లు తునికి రాఘవులు, పొలేటి పాల్, కోకిల కృష్ణను గ్రంథాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధ్యక్షుడు రాస భూమయ్య, గౌరవ అధ్యక్షుడు చెన్న విశ్వనాథం, సుతారి రాములు, తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండో స్టూడెంట్స్‌కు బెల్ట్‌లు, సర్టిఫికెట్స్ ప్రదానం


బెల్టులు, సర్టిఫికెట్లతో స్టూడెంట్స్

కోరుట్ల: పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం తైక్వాండో స్టూడెంట్స్‌కు మాస్టర్ తైక్వాండో క్లబ్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి కలర్ బెల్టులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ కోశాధికారి సంతోష్ కుమార్ మాట్లాడుతూ తైక్వాండో నేర్చుకోవటం వల్ల శారీరక దృఢత్వం,మానసిక ప్రశాంతత, ఉంటుదన్నారు. కార్యక్రమంలో జగిత్యాల, కరీంనగర్ జిల్లాల తైక్వాండో క్లబ్ వైస్ ప్రెసిడెంట్ నావనంది రమేశ్, పి రాజేందర్, సోయబ్, ధరణి, సంధ్య, దీక్షిత, హర్షిని, కటుకం జగదీశ్వర్,కేపీఎస్ స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటేశ్,డాక్టర్ దిలీప్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

రాయికల్: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో చిరంజీవి ఆదివారం తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

సహకార పెట్రోల్ బంక్ ఆధునీకరణ


భూషణరావుపేటలో సహకార సంఘం బంకు

కథలాపూర్: మూతబడిన సహకార సంఘాల పెట్రోల్ బంకులను ఆధునీకరించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు మండలంలోని భూషణరావుపేటలో సహకార సంఘం తరుపున ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకు ఆధునీకరణ పనులు జరుగుతున్నాయి. భూషణరావుపేటలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో పెట్రోల్, డీజిల్ బంకును ఏర్పాటు చేశారు. అయితే ప్రైవేట్ బంకుల కంటే సహకార బంకులకు లీటర్‌కు రూ. 2 నుంచి 4 వరకు ఎక్కువగా ధర ఉండేది. దీంతో నిర్వాహణ కష్టంగా మారడంతో బంకును రెండేళ్ల క్రితం మూసేశారు. బంకును కమర్షియల్ బంక్‌గా మార్చాలని సహకార సంఘాల పాలకవర్గ సభ్యులు, ఈ ప్రాంత రైతులు, నాయకులు విజ్ఞప్తి చేశారు. ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రావడంతో బంకులో ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఈ నెల 15 నుంచి బంక్‌లో పెట్రోల్, డీజిల్ అమ్మకాలు ప్రారంభిస్తామని మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి తెలిపారు.

ఆవిర్భావ వేడుకలకు తరలిన ఉద్యమ కారులు


హైదరాబాద్ వెళ్తున్న ఉద్యమకారుల బృందం

జగిత్యాలటౌన్: తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి పదేళ్లు పూర్తయిన సందర్భంగా హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ఆవిర్భావ వేడుకలకు జగిత్యాల ఉద్యమ కారులు తరలివెళ్లారు. ఆదివారం తెల్లవారు జామున 3 గంటలకే జగిత్యాల నుంచి పలువురు తెలంగాణ ఉద్యమ కారులు హైదరాబాద్ తరలివెళ్లారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా జిల్లాలోని ఉద్యమ కారులు, వారి కుటుంబ సభ్యులు హైదరాబాద్ సభకు తరలివెళ్లేందుకు ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్ వెళ్లిన వారిలో జిల్లాలోని ఉద్యమకారులు సీహెచ్‌వీ ప్రభాకర్‌రావు, చుక్క గంగారెడ్డి, సిరిసిల్ల రాజేందర్‌శర్మ, కంతి మోహన్‌రెడ్డితో పాటు జిల్లా నలుమూలల నుంచి ఉద్యమ కారులు హైదరాబాద్‌కు వెళ్లారు.

పొరండ్లలో కబడ్డీ పోటీలు

జగిత్యాలరూరల్: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాల్లో జగిత్యాల రూరల్ మండలం పొరండ్లలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ పోగ్గళ్ల సంధ్యారాణి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. పోటీల్లో 14 జట్లు పాల్గొన్నాయి. విన్నర్‌గా గొల్లపల్లి మండలం రాపల్లి జట్టు, రన్నర్‌గా కొడిమ్యాల మండలం సూరంపేట జట్టు విజయం సాధించాయి. విన్నర్ జట్టుకు రూ 5 వేల నగదుతో పాటు షీల్డ్, రన్నర్ జట్టుకు రూ 3 వేల నగదులో పాటు షీల్డ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పడిగెల సునీత నరేశ్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం

రాయికల్: మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన మ్యాడరపు అనిల్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, భాదిత కుటుంబానికి రాయికల్‌కు చెందిన ఇంజినీర్స్ అసోయేషన్ సభ్యులు రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు.కార్యక్రమంలో శేఖర్,శరత్,సూర్యం,రాజేష్,రాజు,ప్రవీన్,జీవన్ ,ప్రసన్న,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కోరుట్లలో భారీ వర్షం

కోరుట్ల రూరల్: కోరుట్ల పట్టణంతో పాటు మండలంలో ఆదివారం ఈదురు గాలులు, పిడుగులు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. పట్టణంలోని మాదాపూర్ కాలనీలో తాటి చెట్టుపై పిడుగు వేయటంతో తాటి చెట్టు దగ్ధమైంది.

సింగరావుపేటలో అగ్ని ప్రమాదం


మంటలు ఆర్పుతున్న యువకులు

రాయికల్: మండలంలోని సింగరావుపేటలో బర్కం మధుకు చెందిన పశువుల కొట్టానికి ఆదివారం ప్రమాదవశాత్తు నిప్పంటుకుని అగ్నిప్రమాదం జరిగింది. పశువుల కొట్టంలో నిల్వ ఉంచిన 800 గడ్డికట్టలు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు మంటలు ఆర్పారు. సుమారు రూ.45 వేల నష్టం వాటిల్లిందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని అల్లీపూర్ సింగిల్ విండో చైర్మన్ బర్కం మల్లేష్‌యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు.

తాటివనం దగ్ధం


కాలిపోతున్న తాడిచెట్టు

మేడిపల్లి: ప్రమాదవశాత్తు నిప్పంటుకుని తాటివనం దగ్ధమైన సంఘటన భీమారంలో జరిగింది. సుమారు 100 ఈత, తాటి చెట్లు కాలిపోయినట్లు స్థానికులు తెలిపారు. వరుస సంఘటనలతో గీత కార్మికులకు తీవ్రనష్టం జరుగుతోంది. భీమారం మండల కేంద్రంలో ఫైర్‌స్టేషన్ ఏర్పాటుచేయాలని కోరుతున్నారు.

ఉత్తమ సేవలకు అవార్డు



అవార్డు అందుకుంటున్న భూమయ్య

జగిత్యాలటౌన్: టీజీ ఎన్పీడీసీఎల్‌లో ఉత్తమ సేవలందించిన జగిత్యాలకు చెందిన గోపు భూమయ్య తెలంగాణ రాష్ట్ర అవతరణ అవార్డు అందుకున్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం వరంగల్‌లో నిర్వహించిన ఆవిర్భావ వేడుకల్లో జగిత్యాల సర్కిల్ ఆఫీసులోని అకౌంట్స్ విభాగంలో ఏఏవోగా విధులు నిర్వహిస్తున్న గోపు భూమయ్య సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్‌రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా భూమయ్యను సంస్థ ఉద్యోగులు, మిత్రులు అభినందించారు.

పొంచి ఉన్న ప్రమాదం..



ఇబ్రహీంపట్నం: మండలంలోని డబ్బా గ్రామంలో పాలేపు రమేశ్ వ్యవసాయ భూమిలో చేతికి అందే అంత ఎత్తులో 11 కేవీవి విద్యుత్ వైర్లు వేలాడుతున్నాయి. 3 ఏళ్లుగా ఈ విద్యుత్‌వైర్లు ప్రమాదకారంగా ఉన్నాయని, తొలగించాలని విద్యుత్ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఎదైనా ప్రమాదం జరిగితేనే విద్యుత్ తీగలు తొలగిస్తారా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. విద్యుత్ అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రత్యేక స్తంభాలను ఏర్పాటు చేసి వైర్లను మీదికి బిగించాలని కోరుతున్నారు.



రాయికల్: పట్టణంలోని పద్మశాలీ కళ్యాణ మండపంలో ఆదివారం పోపా సంఘం ఆధ్వర్యంలో పదో తరగతి ,ఇంటర్లో ప్రతిభ కనబర్చిన పద్మశాలీ విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ చెన్న అనంతం మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఎలిగేటి రాజు కిషోర్. పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడు తాటిమలు విశ్వనాథం, ప్రధాన కార్యదర్శి మామిడి లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.